## క్లుప్తంగా

### ఇన్‌స్టా ఫిజిక్స్ ప్రత్యేక పరీక్షల పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు

**తిరుపతి సిటీ:** ఐఐటీ, నీట్ అడ్వాన్స్డ్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇన్‌స్టా ఫిజిక్స్ ప్రత్యేక పరీక్షల పుస్తకాన్ని ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు శుక్రవారం వర్సిటీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజిక్స్‌కు సంబంధించిన అత్యంత క్లిష్టమైన అంశాలు ఈ పుస్తకంలో వివరణాత్మకంగా విశ్లేషించామన్నారు. పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఫిజిక్స్ నిపుణులు అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ పుస్తకం చదివితే విద్యార్థులకు సమగ్ర అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కుసుమ హరనాథ్, ప్రొఫెసర్ కుమారస్వామి, ప్రొఫెసర్ ఉమామహేశ్వర రెడ్డి, డాక్టర్ విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల విధుల్లో 150 బస్సులు

**తిరుపతి అర్బన్:** మే 13న ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 150 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుంచి సంబంధిత అసెంబ్లీ ,పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికల విధులకు వెళ్లనున్న అధికారులు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 12వ తేదీ ఉదయం 4.30 నుంచి 5.30 గంటల వ్యవధిలో సంబంధిత బస్టాండ్ల నుంచి బస్సులు బయల్దేరుతాయని తెలిపారు. ఆ మేరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు సర్వీసులు వెళుతాయని వెల్లడించారు. డ్యూటీలోని ఉద్యోగులు నిర్ణీత సమయానికి కేటాయించిన ప్రాంతానికి చేరుకోవాలని స్పష్టం చేశారు.

### సింహాచలం అప్పన్నకు టీటీడీ పట్టువస్త్రాలు

**తిరుమల:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన విశాఖపట్నం సమీపంలోని సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామివారికి(అప్పన్న) టీటీడీ తరఫున శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. టీటీడీ 1996వ సంవత్సరం నుంచి శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. దేశంలోని అన్ని నరసింహస్వామి క్షేత్రాల్లో సింహాచలం అతి ప్రాచీనమైనదని, స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు. సింహగిరిపై కొలువైన సింహాద్రి అప్పన్న చందనోత్సవం వేకువజామున వైభవంగా ప్రారంభమైంది. సింహాచలం అప్పన్న విగ్రహం ఏడాది పొడవునా చందనంతో కప్పి ఉంటుంది. సంవత్సరంలో 12 గంటలు మాత్రమే చందనం పూత లేకుండా స్వామివారు దర్శనమిస్తారు. పవిత్రమైన అక్షయ తృతీయ రోజున స్వామివారి విగ్రహానికి చందనం పూత తొలగించి తిరిగి పూస్తారు. చందన యాత్ర లేదా చందనోత్సవం పేరిట ప్రతి ఏటా వైశాఖమాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారి తరఫున టీటీడీ పట్టువస్త్రాలు సమర్పించింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

### బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి



బంగారు తిరుచ్చిపై రుక్మిణిసత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు

**చంద్రగిరి:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు అమ్మవార్లతో కలసి శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామి వారి జన్మ నక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందంగా అలంకరించారు. తదుపరి సాయంత్రం శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగారు. భక్తులు హారతులు పడుతూ శ్రీకృష్ణస్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్ ఘోష్, రిటర్నింగ్ అధికారి అదితిసింగ్



రాజకీయ పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్, రిటర్నింగ్ అధికారి

**తిరుపతి తుడా:** స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్ ఘోష్, రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ కోరారు. తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్‌కు ముందు చివరి 72 గంటల ప్రొటోకాల్, ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, తదితర అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీన నిర్వహించే పోలింగ్‌కు విస్తృతమైన ఏర్పాట్లు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ తేదీకి 48 గంటల ముందు 11వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల కల్లా ప్రచారం ముగించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల ప్రవేశ మార్గం నుంచి 200 మీటర్ల పరిధి పైన మాత్రమే తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని, అందులో టేబుల్, కుర్చీలు, ఒక బ్యానర్, ఒక జెండా ఉంచుకునేందుకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఆ ప్రదేశంలో ఎక్కువ మంది గుమ్మిగూడి ఉండకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఆయా అభ్యర్థులకు అనుమతించిన వాహనాల్లో ఆ నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ప్రయాణం చేయాల్సి వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డెప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఎస్పీ సురేంద్ర నాథ్, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎన్నికల డీటీ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అభినయ్ గెలుపుతోనే తిరుపతి అభివృద్ధి



8వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి



12వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు



42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి

**తిరుపతి మంగళం:** దేశంలోనే అగ్రగామి నగరంగా తిరుపతిని తీర్చిదిద్దగల సత్తా అభినయ్‌కే ఉందని.. ఆయన గెలుపుతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు నగర ప్రజలు సైతం వారి వారి వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం తిరుపతి 8వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు, తిరుపతి 42వ డివిజన్‌లో కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యుడు వెంకటరెడ్డి, పార్టీ నాయకులు గిరిధర్‌రెడ్డి, రాపూరి ప్రసాద్, గఫూర్, యశోద, అమ్ములమ్మ, మునీశ్వరమ్మ, రాణెమ్మ పాల్గొన్నారు.

# కూటమికి ఓటు.. ముస్లింలకు చేటు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

**తిరుపతి కల్చరల్:** అడుగడుగునా వివక్షతకు గురి చేస్తూ నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న కూటమికి ఓటు వేస్తే యావత్ ముస్లింలకు చేటు తప్పదని వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా స్పష్టం చేశారు. శుక్రవారం ఖాద్రి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ స్వార్థం కోసం ముస్లింలపై కూటమి అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పెత్తందారి, పేదల మధ్య సాగుతున్న ఎన్నికల పోటీ ముస్లిం మైనారిటీలకు ఎంతో కీలకమైందన్నారు. ముస్లింల మేలును విస్మరించి వారిని మరింత అణచివేతకు గురి చేసేందుకు బరితెగించిన కూటమి మాయమాటలు నమ్మి అమ్ముడు పోతే యావత్ ముస్లింల జీవితాలు అంధకారమేనన్నారు. యావత్ ముస్లింలు విజ్ఞతతో ఆలోచించి ముస్లింలకు సముచిత స్థానం కల్పించి గౌరవిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే ముస్లింల అభివృద్ధితోపాటు భావితరాలకు చక్కటి భరోసా లభిస్తుందని స్పష్టం చేశారు. సోమవారం జరుగనున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తిని గెలుపులో ముస్లింలందరూ భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.చాంద్‌బాషా, ఎస్ఎం.బాషా, మహ్మద్, 28వ వార్డు అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# జగనన్న గెలుపుతోనే ముస్లింలకు భరోసా



సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం మహిళలు

**తిరుపతి కల్చరల్:** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముస్లిం మైనారిటీలను అక్కున చేర్చుకొని వారి సంక్షేమానికి సముచిత స్థానం కల్పించి ఆదరిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన గెలుపులో యావత్ ముస్లిం మహిళలు భాగస్వాములు కావాలని ముస్లిం మైనారిటీ మహిళలు పిలుపు నిచ్చారు. శుక్రవారం గిడ్డంగి వీధిలోని ఖాద్రి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముస్లిం మహిళలు ఎస్.కరిష్మా, నీహన్ మాట్లాడారు. గత ప్రభుత్వాల వివక్ష కారణంగా ముస్లింలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జగనన్న అధికారం చేపట్టాక కులమతాలకు అతీతంగా యావత్ బడుగు, బలహీనవర్గాలకు నవరత్నాలు పంపిణీ చేశారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలను నాశనం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. బీజేపీతో జతకట్టిన టీడీపీ చంద్రబాబు, జనసేన పవన్ కల్యాణ్ ముస్లింలకు కేంద్రం చేస్తున్న ద్రోహాన్ని ప్రశ్నించకపోవడం దుర్మార్గమన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం కూటమి పేరుతో దగా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవడంతోనే రాష్ట్రంలో ముస్లింల బతుకులు బాగుపడుతాయన్నారు. తిరుపతి నగరంలోని ముస్లింలకు అండగా నిలిచి ఆదరిస్తున్నది భూమన కుటుంబమని తెలిపారు. తిరుపతిలోని ముస్లిం కుటుంబాలు సోమవారం జరిగే ఎన్నికల్లో భూమన అభినయ్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తిని ఆశీర్వదించి గెలిపించి తద్వారా మన బతుకులు బాగు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం మహిళలు ఫాతిమా, నూరీ, రహీమా పాల్గొన్నారు.



## శివయ్య సిగలో నెలవంక

శ్రీకాళహస్తి గాలిగోపురం వద్ద శుక్రవారం రాత్రి అర్ధ చంద్రుడు ప్రకాశిస్తూ కనువిందు చేశాడు. చంద్రవంక దృశ్యాలను భక్తులు తమ సెల్‌ఫోన్లలో బంధిస్తూ మంత్ర ముగ్ధులయారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

# వైఎస్‌ఆర్ సీపీ గెలుపుతోనే దళిత జాతి మనుగడ



వైఎస్‌ఆర్ సీపీ గెలుపే మా లక్ష్యం అంటున్న దళిత మహిళలు, కల్లూరి చెంగయ్య

**తిరుపతి కల్చరల్:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ గెలుపుతోనే దళిత జాతి మనుగడ, సంక్షేమం సుసాధ్యమని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ఐక్య దళిత మహానాడు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులు భూమన అభినయ్, ఎంపీ డాక్టర్ గురుమూర్తిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో పథకాల కోసం దళారీలను ఆశ్రయించి భంగపాటుకు గురి కాకుండా చూశారన్నారు. పేద పిల్లలు చదివే పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంతో పాటు వారికి అద్భుత సౌకర్యాలు కల్పించారన్నారు. రాజకీయాలకు అతీతంగా వివక్షతకు తావు లేకుండా అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి యావత్ దళిత జాతి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం జరుగనున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని దళిత వాడల్లోని ప్రజలందరూ వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# రాజకీయ లబ్ధి కోసమే ల్యాండ్ టైటిలింగ్‌పై దుష్ప్రచారం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరహరిరెడ్డి

**తిరుపతి కల్చరల్:** రాష్ట్ర ప్రజల ఆస్తుల సంరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సవరణలు చేసి అమలు చేయాలని ప్రభుత్వం భావించిన టీడీపీ తన రాజకీయ లబ్ధి కోసం యాక్ట్‌పై దుష్ప్రచారం చేపట్టి తద్వారా లబ్ధి పొందాలని చూడడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు దొరబాబు తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశప్రజల ఆస్తుల సంరక్షణ కోసం నేషనల్ ల్యాండ్ రికార్డ్ మోడరనైజేషన్‌లో భాగంగా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చిందన్నారు. 2022లో అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ యాక్ట్ చాలా అద్భుతమైందని, ఈ చట్టం రావడం శుభపరిణామమని అసెంబ్లీ సాక్షిగా కొనియాడారని గుర్తు చేశారు. నేడు ఎన్నికల సహాయంలో ఈ యాక్ట్‌ను రాజకీయ స్వలాభం కోసం తప్పుడు ప్రచారం చేయడమేకాక పచ్చపత్రికల్లో ప్రకటనలతో ప్రజలను ఆందోళనలకు గురి చేయడం సరికాదన్నారు. ఈ యాక్ట్‌లో ఎక్కడా భూమికి సంబంధించిన అసలు ధ్రువపత్రాలు ప్రభుత్వం తీసుకుంటుందని లేదన్నారు. అయినా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటే భయం కగిలేలా ప్రతిపక్షాలు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సంబంధించి నియమ నిబంధనలు పూర్తి స్థాయిలో రూపొందించలేదన్నారు. అంతే కాక ఈ చట్టంపై కొంత మంది న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రాష్ట్ర హైకోర్టులో భూ సర్వే పూర్తి అయిన తర్వాత అందరి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాత మాత్రమే ఈ చట్టాన్ని అమలు పరుస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం జరిగిందని తెలిపారు. అయితే 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిని అనుభవించిన చంద్రబాబు వక్ర బుద్ధితో తప్పుడు ప్రచారానికి తెరలేపితే ఆయనకు వంత పాడుతూ ప్రతిపక్ష పార్టీలు వాయిస్ మెయిల్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల ఫోన్లకు తప్పుడు సమాచారం అందిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు, ఆందోళనలకు గురి చేస్తూ ఎన్నికల్లో లబ్ధి కోసం అక్రమంగా మెసేజ్‌లు చేస్తున్నారని విమర్శించారు. ఈ చట్టంపై ప్రజలు ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఎవరి భూ హక్కుకు భంగం వాటిల్లదని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఐ.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌కుమార్, నగర అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్‌కుమార్, వైఎస్ఆర్ టీయూసీ జోనల్ ఇన్‌చార్జ్ ఎస్.రాజారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామానుజుల అవతారోత్సవాలు



అన్నమాచార్య కళామందిరంలో అనుగ్రహ భాషణం చేస్తున్న తిరుమల చిన్నజీయర్‌స్వామి

**తిరుపతి కల్చరల్:** భగవంతుడు అందరివాడని భగవద్ రామానుజాచార్యులు ఉద్బోధించారని, ప్రస్తుత సమాజంలో అందరూ దీన్ని పాటించాలని తిరుమల చిన్నజీయర్ స్వామి ఉద్ఘాటించారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు తలపెట్టిన శ్రీరామానుజాచార్యుల అవతార మహోత్సవాలు శుక్రవారం అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ ఆదిశేషుని అవతారమైన భగవద్ రామానుజులు శరణాగత భక్తిని విశేషంగా ప్రచారం చేశారని తెలిపారు. శరణాగతి భక్తితో భగవంతుని కొలిస్తే దివ్యత్వం కలుగుతుందన్నారు. శ్రీమహావిష్ణువుకు ఆదిశేషుడు పాన్పుగా, ఆసనంగా ఉంటూ ప్రథమ సేవకుడిగా నిలిచాడన్నారు. భగవద్ రామానుజులు ఈ మార్గాన్నే అనుసరించారని వివరించారు. శ్రీరామానుజాచార్యుల అవతార మహోత్సవాలను టీటీడీ ఘనంగా నిర్వహిస్తోందన్నారు. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాథన్ శ్రీరామానుజ వైభవంపై ఉపన్యసించారు. తర్వాత అన్నమాచార్య కళాకారులు రేవతి బృందం ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ పురుషోత్తం పాల్గొన్నారు.

## ప్రలోభాల పర్వం



తిరుపతిలో జనసేన తరఫున నగదు పంపిణీ యథేచ్ఛగా సాగుతోంది. 32వ డివిజన్ స్థానిక కోట కొమ్మల వీధిలో జనసేనకు ఓటు వేయాలని కోరుతూ స్లిప్పులు చెక్ చేసి ఓటుకు రూ.2000 లెక్కన ఇస్తున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మొదటి నుండి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు డ్వాక్రా మహిళలకు చీరలు, నగదు పంపిణీ చేశారు. ఇప్పుడు ఇంటింటికీ నగదు పంపిణీ చేస్తున్నారు. జనసేనపై ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

# బంగారు తిరుచ్చిపై శ్రీవారి దేవేరి





బంగారు తిరుచ్చి వాహనంపై ఊరేగుతున్న అమ్మవారు, పాల్గొన్న ఆలయ అధికారులు, భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీపద్మావతి అమ్మవారు

**చంద్రగిరి(తిరుచానూరు):** తిరుచానూరులో వెలసిన శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేక సేవను నిర్వహించి వజ్రవైడూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించారు. తదుపరి అమ్మవారికి శ్రీకృష్ణ ముఖమండపంలో పాంచరాత్ర ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో సర్వాంగ శోభితురాలైన అమ్మవారు అలంకార మండపానికి వేంచేపు చేశారు. బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులైన అమ్మవారు నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

# అమ్మవారికి వెండి హారతి పళ్లెం



వెండి హారతి పళ్లాలను అందుకుంటున్న ఆలయ అధికారులు

**చంద్రగిరి(తిరుచానూరు):** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి ఓ భక్తుడు రెండు వెండి హారతి పళ్లాలను బహూకరించాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన బలియా పట్టణానికి చెందిన కీర్తిమాన్ పాండే అనే భక్తుడు రూ.1.1 లక్షల విలువ కలిగి, సుమారు కిలో బరువు గల రెండు వెండి హారతి పళ్లాలను ఆలయ ఏఈఓ రమేష్‌కు అందజేశారు. అమ్మవారి ఉత్సవాల్లో ఈ వెండి వస్తువులను వినియోగించాలని దాత ఆలయ అధికారులను కోరాడు. అనంతరం దాతకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకులు బాబు స్వామి పాల్గొన్నారు.


## క్లుప్తంగా

### ఎన్నికల ప్రచారంలో సంఘమిత్ర


ఎన్నికల ప్రచారంలో కరపత్రాలు పంచుతున్న సంఘమిత్ర వల్లెమ్మ

**పాకాల:** అచ్చమ్మఅగ్రహారం పంచాయతీ పరిధిలో నిర్వహించిన టీడీపీ ఎన్నికల ప్రచారంలో సంఘమిత్ర పాల్గొనడం కలకలం రేపింది. శుక్రవారం స్థానిక పంచాయతీలోని అన్ని గ్రామాల్లో సంఘమిత్ర వల్లెమ్మ యథేచ్ఛగా ఎన్నికల ప్రచారంలో టీడీపీ తరపున పాల్గొంది. ఎన్నికల అధికారులు విచారణ జరిపి సంఘమిత్ర వల్లెమ్మను విధుల నుంచి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఏపీఎం కోమలాదేవిని వివరణ కోరగా సమాచారం తమకు అందలేదని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామి


బంగారు తిరుచ్చిపై రుక్మిణిసత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు

**చంద్రగిరి:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు అమ్మవార్లతో కలసి శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామి వారి జన్మనక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి సాయంత్రం శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఇన్స్టా ఫిజిక్స్ ప్రత్యేక పరీక్షల పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు

**తిరుపతి సిటీ:** ఐఐటీ, నీట్ అడ్వాన్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇన్స్టా ఫిజిక్స్ ప్రత్యేక పరీక్షల పుస్తకాన్ని ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు శుక్రవారం వర్సిటీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజిక్స్‌కు సంబంధించిన అత్యంత క్లిష్టమైన అంశాలు ఈ పుస్తకంలో వివరణాత్మకంగా విశ్లేషించామన్నారు. పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఫిజిక్స్ నిపుణులు అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ పుస్తకం చదివితే విద్యార్థులకు సమగ్ర అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కుసుమ హరనాథ్, ప్రొఫెసర్ కుమారస్వామి, ప్రొఫెసర్ ఉమామహేశ్వర రెడ్డి, డాక్టర్ విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్

**తిరుపతి తుడా:** స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్ ఘోష్, రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ కోరారు. తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్‌కు ముందు చివరి 72 గంటల ప్రొటోకాల్, ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, తదితర అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీన నిర్వహించే పోలింగ్‌కు విస్తృతమైన ఏర్పాట్లు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ తేదీకి 48 గంటల ముందు 11వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల కల్లా ప్రచారం ముగించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల ప్రవేశ మార్గం నుంచి 200 మీటర్ల పరిధి పైన మాత్రమే తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని, అందులో టేబుల్, కుర్చీలు, ఒక బ్యానర్, ఒక జెండా ఉంచుకునేందుకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఆ ప్రదేశంలో ఎక్కువమంది గుమ్మిగూడి ఉండకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఆయా అభ్యర్థులకు అనుమతించిన వాహనాల్లో ఆ నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ప్రయాణం చేయాల్సి వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డెప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఎస్పీ సురేంద్ర నాథ్, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎన్నికల డీటీ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి పరామర్శ

- నంగా లవంత్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి


బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

**పాకాల:** గుర్తు తెలియని దుండగుల దాడిలో గాయాలపాలైన వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి తనయుడు నంగా లవంత్‌రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పరామర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని భారతంమిట్టలో ఉన్న నంగా నరేష్‌రెడ్డి నివాసానికి చేరుకున్న ఆమె మాట్లాడుతూ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేసి ఓట్లు సంపాదించాలని, దాడులు చేసి ప్రజలను భయపెట్టడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. నాయకులు, ఓటర్లు అందరూ కూడా సహనం వహించాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో తమకు ఇష్టం ఉన్న నాయకులకు మద్దతు తెలిపే స్వేచ్ఛ ప్రతిఒక్కరికీ ఉందని, చట్టానికి వ్యతిరేకంగా మారణాయుధాలతో దాడులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే పట్టుకోవాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ వారికి విజ్ఞప్తి చేశారు.

## అమ్మవారికి వెండి హారతి పళ్లెం


వెండి హారతి పళ్లాలను అందుకుంటున్న ఆలయ అధికారులు

**చంద్రగిరి(తిరుచానూరు):** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి ఓ భక్తుడు రెండు వెండి హారతి పళ్లాలను బహూకరించాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన బలియా పట్టణానికి చెందిన కీర్తిమాన్ పాండే అనే భక్తుడు రూ.1.1 లక్షల విలువ కలిగి, సుమారు కిలో బరువు గల రెండు వెండి హారతి పళ్లాలను ఆలయ ఏఈఓ రమేష్‌కు అందజేశారు. అమ్మవారి ఉత్సవాల్లో ఈ వెండి వస్తువులను వినియోగించాలని దాత ఆలయ అధికారులను కోరాడు. అనంతరం దాతకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకులు బాబు స్వామి పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ల్యాండ్ టైటిలింగ్‌పై దుష్ప్రచారం


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరహరిరెడ్డి

**తిరుపతి కల్చరల్:** రాష్ట్ర ప్రజల ఆస్తుల సంరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సవరణలు చేసి అమలు చేయాలని ప్రభుత్వం భావించిన టీడీపీ తన రాజకీయ లబ్ధి కోసం యాక్ట్‌పై దుష్ప్రచారం చేపట్టి తద్వారా లబ్ధి పొందాలని చూడడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు దొరబాబు తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశప్రజల ఆస్తుల సంరక్షణ కోసం నేషనల్ ల్యాండ్ రికార్డ్ మోడరనైజేషన్‌లో భాగంగా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చిందన్నారు. 2022లో అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ యాక్ట్ చాలా అద్భుతమైందని, ఈ చట్టం రావడం శుభపరిణామమని అసెంబ్లీ సాక్షిగా కొనియాడారని గుర్తు చేశారు. నేడు ఎన్నికల సహయంలో ఈ యాక్ట్‌ను రాజకీయ స్వలాభం కోసం తప్పుడు ప్రచారం చేయడమేకాక పచ్చపత్రికల్లో ప్రకటనలతో ప్రజలను ఆందోళనలకు గురి చేయడం సరికాదన్నారు. ఈ యాక్ట్‌లో ఎక్కడా భూమికి సంబంధించిన అసలు ధ్రువపత్రాలు ప్రభుత్వం తీసుకుంటుందని లేదన్నారు. అయినా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటే భయం కగిలేలా ప్రతిపక్షాలు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సంబంధించి నియమ నిబంధనలు పూర్తి స్థాయిలో రూపొందించలేదన్నారు. అంతేకాక ఈ చట్టంపై కొంత మంది న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రాష్ట్ర హైకోర్టులో భూ సర్వే పూర్తి అయిన తర్వాత అందరి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాత మాత్రమే ఈ చట్టాన్ని అమలు పరుస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం జరిగిందని తెలిపారు. అయితే 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిని అనుభవించిన చంద్రబాబు వక్ర బుద్ధితో తప్పుడు ప్రచారానికి తెరలేపితే ఆయనకు వంత పాడుతూ ప్రతిపక్ష పార్టీలు వాయిస్ మెయిల్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల ఫోన్లకు తప్పుడు సమాచారం అందిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు, ఆందోళనలకు గురి చేస్తూ ఎన్నికల్లో లబ్ధి కోసం అక్రమంగా మెసేజ్‌లు చేస్తున్నారని విమర్శించారు. ఈ చట్టంపై ప్రజలు ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఎవరి భూ హక్కుకు భంగం వాటిల్లదని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఐ.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌కుమార్, నగర అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్‌కుమార్, వైఎస్సార్ టీయూసీ జోనల్ ఇన్‌చార్జ్ ఎస్.రాజారెడ్డి పాల్గొన్నారు.

## జగనన్నను గెలిపిద్దాం..


సి.సురేంద్ర

**పాకాల:** ప్రజలకు మంచి చేసే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సి.సురేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దవటం యానాదయ్య ఆదేశాల మేరకు నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులందరూ వైఎస్సార్ సీపీ గెలుపు కోసం శ్రమించాలని సూచించారు. మన అభివృద్ధి కోసం ఏడాదికి రూ.10,000, షాపు ఉన్నవారికి 150 యూనిట్ల ఉచిత విద్యుత్, నాయి బ్రాహ్మణులను కులం పేరుతో దూషిస్తే కుల దూషణ చట్టం, దేవాలయాల్లో నాయి బ్రాహ్మణులకు కనీస వేతం నెలకి రూ.20,000, వాయిద్య కళాకారులకు ఉద్యోగ భద్రత, దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు పోస్టుల భర్తీ చేశారని, ఇన్ని గొప్ప కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికి మనం మేలు చేసే సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామని పిలుపునిచ్చారు.

## సింహాచలం అప్పన్నకు టీటీడీ పట్టువస్త్రాలు

**తిరుమల:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన విశాఖపట్నం సమీపంలోని సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామివారికి(అప్పన్న) టీటీడీ తరపున శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. టీటీడీ 1996వ సంవత్సరం నుంచి శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. దేశంలోని అన్ని నరసింహస్వామి క్షేత్రాల్లో సింహాచలం అతి ప్రాచీనమైనదని, స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు. సింహగిరిపై కొలువైన సింహాద్రి అప్పన్న చందనోత్సవం వేకువజామున వైభవంగా ప్రారంభమైంది. సింహాచలం అప్పన్న విగ్రహం ఏడాది పొడవునా చందనంతో కప్పి ఉంటుంది. సంవత్సరంలో 12 గంటలు మాత్రమే చందనం పూత లేకుండా స్వామివారు దర్శనమిస్తారు. పవిత్రమైన అక్షయ తృతీయ రోజున స్వామివారి విగ్రహానికి చందనం పూత తొలగించి తిరిగి పూస్తారు. చందన యాత్ర లేదా చందనోత్సవం పేరిట ప్రతి ఏటా వైశాఖమాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారి తరపున టీటీడీ పట్టువస్త్రాలు సమర్పించింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో 150 బస్సులు

**తిరుపతి అర్బన్:** మే 13న ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 150 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుంచి సంబంధిత అసెంబ్లీ ,పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికల విధులకు వెళ్లనున్న అధికారులు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 12వ తేదీ ఉదయం 4.30 నుంచి 5.30 గంటల వ్యవధిలో సంబంధిత బస్టాండ్ల నుంచి బస్సులు బయల్దేరుతాయని తెలిపారు. ఆ మేరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు సర్వీసులు వెళతాయని వెల్లడించారు. డ్యూటీలోని ఉద్యోగులు నిర్ణీత సమయానికి కేటాయించిన ప్రాంతానికి చేరుకోవాలని స్పష్టం చేశారు.

## వైఎస్సార్ సీపీ గెలుపుతోనే దళిత జాతి మనుగడ


వైఎస్సార్ సీపీ గెలుపే మా లక్ష్యం అంటున్న దళిత మహిళలు, కల్లూరి చెంగయ్య

**తిరుపతి కల్చరల్:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ గెలుపుతోనే దళిత జాతి మనుగడ, సంక్షేమం సుసాధ్యమని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ఐక్య దళిత మహానాడు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ సీపీ అభ్యర్థులు భూమన అభినయ్, ఎంపీ డాక్టర్ గురుమూర్తిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో పథకాల కోసం దళారీలను ఆశ్రయించి భంగపాటుకు గురి కాకుండా చూశారన్నారు. పేద పిల్లలు చదివే పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంతోపాటు వారికి అద్భుత సౌకర్యాలు కల్పించారన్నారు. రాజకీయాలకు అతీతంగా వివక్షతకు తావులేకుండా అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి యావత్ దళిత జాతి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం జరుగనున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని దళిత వాడల్లోని ప్రజలందరూ వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## జగనన్న గెలుపుతోనే ముస్లింలకు భరోసా


సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం మహిళలు

**తిరుపతి కల్చరల్:** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముస్లిం మైనారిటీలను అక్కున చేర్చుకొని వారి సంక్షేమానికి సముచిత స్థానం కల్పించి ఆదరిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన గెలుపులో యావత్ ముస్లిం మహిళలు భాగస్వాములు కావాలని ముస్లిం మైనారిటీ మహిళలు పిలుపు నిచ్చారు. శుక్రవారం గిడ్డంగి వీధిలోని ఖాద్రి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముస్లిం మహిళలు ఎస్.కరిష్మా, నీహాన్ మాట్లాడారు. గత ప్రభుత్వాల వివక్ష కారణంగా ముస్లింలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జగనన్న అధికారం చేపట్టాక కులమతాలకు అతీతంగా యావత్ బడుగు, బలహీనవర్గాలకు నవరత్నాలు పంపిణీ చేశారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలను నాశనం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. బీజేపీతో జతకట్టిన టీడీపీ చంద్రబాబు, జనసేన పవన్ కల్యాణ్ ముస్లింలకు కేంద్రం చేస్తున్న ద్రోహాన్ని ప్రశ్నించక పోవడం దుర్మార్గమన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం కూటమి పేరుతో దగా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవడంతోనే రాష్ట్రంలో ముస్లింల బతుకులు బాగుపడుతాయన్నారు. తిరుపతి నగరంలోని ముస్లింలకు అండగా నిలిచి ఆదరిస్తున్నది భూమన కుటుంబమని తెలిపారు. తిరుపతిలోని ముస్లిం కుటుంబాలు సోమవారం జరిగే ఎన్నికల్లో భూమన అభినయ్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ గురుమూర్తిని ఆశీర్వదించి గెలిపించి తద్వారా మన బతుకులు బాగు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం మహిళలు ఫాతిమా, నూరీ, రహీమా పాల్గొన్నారు.

# చెవిరెడ్డి కుటుంబంతోనే అభివృద్ధి


కురవపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

**భాకరాపేట:** చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి కుటుంబంతోనే అభివృద్ధి సాధ్యమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని 13 పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను గుర్తించి అడగకనే సాయం చేసే గుణం ఉన్నవారు ఎమ్మెల్యే, తుడా చైర్మన్ అన్నారు. ఈ ఎన్నికల్లో మోహిత్‌రెడ్డిని గెలిపించుకుంటేనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొండారెడ్డి, జడ్పీటీసీ స్వరూప, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, గురుశంకర్, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చిపై శ్రీవారి దేవేరి



బంగారు తిరుచ్చి వాహనంపై ఊరేగుతున్న అమ్మవారు, పాల్గొన్న ఆలయ అధికారులు

**చంద్రగిరి(తిరుచానూరు):** తిరుచానూరులో వెలసిన శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేక సేవను నిర్వహించి వజ్రవైడూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించారు. తదుపరి అమ్మవారికి శ్రీకృష్ణ ముఖమండపంలో పాంచరాత్ర ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో సర్వాంగ శోభితురాలైన అమ్మవారు అలంకార మండపానికి వేంచేపు చేశారు. బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులైన అమ్మవారు నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

## ఘనంగా శ్రీరామానుజుల అవతారోత్సవాలు


అన్నమాచార్య కళామందిరంలో అనుగ్రహ భాషణం చేస్తున్న తిరుమల చిన్నజీయర్‌స్వామి

**తిరుపతి కల్చరల్:** భగవంతుడు అందరివాడని భగవద్ రామానుజాచార్యులు ఉద్బోధించారని, ప్రస్తుత సమాజంలో అందరూ దీన్ని పాటించాలని తిరుమల చిన్నజీయర్ స్వామి ఉద్ఘాటించారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు తలపెట్టిన శ్రీరామానుజాచార్యుల అవతార మహోత్సవాలు శుక్రవారం అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ ఆదిశేషుని అవతారమైన భగవద్ రామానుజులు శరణాగత భక్తిని విశేషంగా ప్రచారం చేశారని తెలిపారు. శరణాగతి భక్తితో భగవంతుని కొలిస్తే దివ్యత్వం కలుగుతుందన్నారు. శ్రీమహావిష్ణువుకు ఆదిశేషుడు పాన్పుగా, ఆసనంగా ఉంటూ ప్రథమ సేవకుడిగా నిలిచాడన్నారు. భగవద్ రామానుజులు ఈ మార్గాన్నే అనుసరించారని వివరించారు. శ్రీరామానుజాచార్యుల అవతార మహోత్సవాలను టీటీడీ ఘనంగా నిర్వహిస్తోందన్నారు. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాథన్ శ్రీరామానుజ వైభవంపై ఉపన్యసించారు. తర్వాత అన్నమాచార్య కళాకారులు రేవతి బృందం ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ పురుషోత్తం పాల్గొన్నారు.

## కూటమికి ఓటు.. ముస్లింలకు చేటు


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం రీజనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

**తిరుపతి కల్చరల్:** అడుగడుగునా వివక్షతకు గురి చేస్తూ నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న కూట మికి ఓటు వేస్తే యావత్ ముస్లింలకు చేటు తప్పదని వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ విభాగం రీజనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా స్పష్టం చేశారు. శుక్రవారం ఖాద్రి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ స్వార్థం కోసం ముస్లింలపై కూటమి అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పెత్తందారి, పేదల మధ్య సాగుతున్న ఎన్నికల పోటీ ముస్లిం మైనారిటీలకు ఎంతో కీలకమైందన్నారు. ముస్లింల మేలును విస్మరించి వారిని మరింత అణచివేతకు గురి చేసేందుకు బరితెగించిన కూటమి మాయమాటలు నమ్మి అమ్ముడు పోతే యావత్ ముస్లింల జీవితాలు అంధకారమేనన్నారు. యావత్ ముస్లింలు విజ్ఞతతో ఆలోచించి ముస్లింలకు సముచిత స్థానం కల్పించి గౌరవిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే ముస్లింల అభివృద్ధితోపాటు భావితరాలకు చక్కటి భరోసా లభిస్తుందని స్పష్టం చేశారు. సోమవారం జరుగనున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తిని గెలుపులో ముస్లింలందరూ భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.చాంద్‌బాషా, ఎస్ఎం.బాషా, మహ్మద్, 28వ వార్డు అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అభినయ్ గెలుపుతోనే తిరుపతి అభివృద్ధి



8వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, 12వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు

**తిరుపతి మంగళం:** దేశంలోనే అగ్రగామి నగరంగా తిరుపతిని తీర్చిదిద్దగల సత్తా అభినయ్‌కే ఉందని.. ఆయన గెలుపుతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతోపాటు నగర ప్రజలు సైతం వారి వారి వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం తిరుపతి 8వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు, తిరుపతి 42వ డివిజన్‌లో కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యుడు వెంకటరెడ్డి, పార్టీ నాయకులు గిరిధర్‌రెడ్డి, రాపూరి ప్రసాద్, గఫూర్, యశోద, అమ్ములమ్మ, మునీశ్వరమ్మ, రాణెమ్మ పాల్గొన్నారు.